# కలిసికట్టుగా పనిచేయండి

- బీఆర్ఎస్‌ను గెలిపించండి
- తొర్రూరును అభివృద్ధి చేసింది మనమే..
- కార్యకర్తల కష్టసుఖాల్లో తోడుంటా..
- మనం చేసిన మంచిని వివరించి ఓట్లు అడగండి..
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- ముఖ్యనేతలతో ఆత్మీయ సమ్మేళనం



తొర్రూరులో మంత్రి దయాకర్‌రావును కలిసి బీఆర్ఎస్వీ నాయకులు

తొర్రూరు, అక్టోబర్ 29 : 'నిరంతరం మీతోనే కలిసి ఉంటున్నా.. మీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ మీ వెంటే ఉంటున్నా.. మీరంతా కలిసికట్టుగా నా గెలుపు కోసం ఈ నెల రోజులు కష్టపడండి.. వచ్చే ఐదేళ్లు మీ అభివృద్ధి కోసం పని చేస్తా'నని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దయాకర్‌రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఎల్‌వైఆర్ గార్డెన్ ఆవరణలో ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల ముఖ్య కార్యకర్తలు, నాయకులతో ఆయన గ్రామాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామాలను అభివృద్ధి చేసింది మనమే.. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఇవ్వాల పల్లెల్లో అన్ని వసతులు ఉన్నాయి.. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయి.. ప్రజల వద్దకే పరిపాలనను తీసుకొచ్చామన్నారు. తొర్రూరును డివిజన్ కేంద్రం చేశాం.., మున్సిపాలిటీని చేశాం.., రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇప్పటిదాకా గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించానని, ఇక కార్యకర్తల బాగోగులు చూస్తామని హామీ ఇచ్చారు. మన మధ్య ఏమైనా బేధాభిప్రాయాలు ఉంటే పక్కన పెట్టి, కలిసికట్టుగా పని చేద్దామని మంత్రి కార్యకర్తలకు ఉద్బోధించారు. గ్రామాల వారీగా జరిగిన అభివృద్ధిని వివరించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలాల ఇన్‌చార్జిలు, బీఆర్ఎస్ మండల, గ్రామాల అధ్యక్షులు, సర్పంచులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు రామసహాయం కిశోర్‌రెడ్డి, డాక్టర్ పీ సోమేశ్వర్‌రావు, వివిధ గ్రామాల ఇన్‌చార్జిలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

### విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకుంటా..

పాలకుర్తి నియోజకవర్గ విద్యార్థులకు ఎల్లవేళలా తోడుంటానని, కంటికి రెప్పలా కాపాడుకుంటానని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం మంత్రి దయాకర్‌రావును బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు, కేయూ జేఏసీ వైస్ చైర్మన్ డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో కొడకండ్ల, తొర్రూరు, పెద్దవంగర, దేవరుప్పుల, రాయపర్తి, పాలకుర్తి మండలాల అధ్యక్షులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పాలకుర్తి గ్రామీణ ప్రాంత విద్యార్థులను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు హైదరాబాద్ తరహా కోచింగ్ సెంటర్లను పాలకుర్తి, తొర్రూరులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలాది మంది విద్యార్థులకు ఉచిత భోజన సౌకర్యంతో పాటు ఖరీదైన మెటీరియల్ ఇచ్చి, ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చేలా ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీపడి నిష్క్రమించిన విద్యార్థులకు ఎర్రబెల్లి దయాకర్‌రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో 80 ఐటీ, ఎంఎన్‌సీ కంపెనీలను నియోజకవర్గానికి తీసుకొచ్చి మెగా జాబ్ మేళాలు నిర్వహించి 4వేల మంది విద్యార్థులకు ఉద్యోగాలు ఇప్పించామన్నారు. కరోనా సమయంలో బంధువులు, ఆత్మీయులు దగ్గరకు రాని పరిస్థితుల్లో తమ సొంత డబ్బుతో వైద్యాన్ని అందివ్వడంతోపాటు నియోజకవర్గ ప్రజలందరికీ ఎక్కడో ఉన్న ఆనందయ్య మందును తెచ్చి ఇంటింటికీ పంపిణీ చేశామన్నారు. పాలకుర్తి మండలానికి ప్రభుత్వ డిగ్రీ, రెసిడెన్షియల్ కళాశాల, ఇంటర్ కళాశాల తీసుకొచ్చామని, కోట్లాది రూపాయలు వెచ్చించి గ్రామాల్లో పాఠశాలలను అభివృద్ధి చేశామన్నారు. బీఆర్ఎస్వీ విద్యార్థులు మన అభివృద్ధిని గ్రామగ్రామాన తిరిగి ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గిలకత్తుల సోమశేఖర్‌గౌడ్, కొడకండ్ల, దేవరుప్పుల, రాయపర్తి, పెద్దవంగర, తొర్రూరు మండలాల బీఆర్ఎస్వీ అధ్యక్షులు ధరావత్ రాహుల్‌గాంధీనాయక్, పందెనబోయిన మధు, సత్తూరి నాగరాజు, పానుగోత్ ప్రదీప్, మేడి రాకేశ్ పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రెడ్యానాయక్

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ ఖతమే..

**రాత్రిపూట టార్చిలైట్లు పట్టుకొని బావుల కాడికి పోయే రోజులొస్తయి..**

**పనిచేసే ప్రభుత్వానికే మళ్లీ పట్టం కట్టాలి: ఎమ్మెల్యే రెడ్యానాయక్**

చిన్నగూడూరు, అక్టోబర్ 29 : పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తిరా.. కరెంటు ఖతమే.. మళ్లీ పాత కథే అవుతుంది.. రాత్రి పూట టార్చిలైట్లు పట్టుకొని బావులకాడికి పోయే రోజులొస్తయని బీఆర్ఎస్ డోర్నకల్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. నర్సింహులపేట మండలం రూప్లాతండా, కొమ్ములవంచ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు 30 మంది, సీరోలు మండలం అందనాలపాడుకు చెందిన 10 కుటుంబాలు ఆదివారం ఉగ్గంపల్లిలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ నాయకుల కట్టు కథలను ప్రజలు నమ్మొద్దని, పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వానికే మళ్లీ పట్టం కట్టాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీది అధికార యావ అయితే, బీఆర్ఎస్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. పోరాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారని, ప్రజల జీవన ప్రమాణ స్థాయి మెరుగుపడిందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేశామన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో డొనికెన శ్రీనివాస్, గుగులోత్ నరేశ్, చంటి, బావసింగ్, సిరి, మోహన్, గణేశ్, సురేశ్, సురా అనిల్, ప్రవీణ్ ఉన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవేందర్, వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రవి, వెంకటేశ్వర్లు, నాయకులు లక్ష్మణ్, హచ్యానాయక్, రామన్న, జంపన్న, కాలు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. పాలేరుగా సేవ చేస్తా..

- ఆలోచించండి...అభివృద్ధికి పట్టం కట్టండి
- మోసపోతే గోస పడుతం..
- కాంగ్రెస్‌ను నమ్మితే కర్ణాటక పరిస్థితే..
- 3 గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ కావాలా?.. 24 గంటలిస్తున్న బీఆర్ఎస్ కావాలా?
- ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలి
- వావిలాలలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఇంటింటా ప్రచారం ప్రారంభం
- తిలకం దిద్ది స్వాగతం పలికిన గ్రామస్తులు



ప్రచారంలో భాగంగా వావిలాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

నెల్లికుదురు, అక్టోబర్ 29 : 'సీమాంధ్రులకు మానుకోట రాళ్ల పౌరుషం చూపిన నియోజకవర్గ ప్రజలు ఓట్లేసి రెండు సార్లు భారీ మెజార్టీతో గెలిపించారు. మళ్లీ ఆశీర్వదించండి.. పెద్ద పాలేరుగా నిత్యం మీకు సేవలు చేస్తా'నని బీఆర్ఎస్ మహబూబాబాద్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. 'ఇంటి ముందు అభ్యర్థి– కంటి ముందు అభివృద్ధి' అనే నినాదంతో ఆదివారం ఆయన మండలంలోని వావిలాల గ్రామంలో ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్‌కు మహిళలు తిలకందిద్ది, మంగళహారతులతో స్వాగతం పలికారు. వావిలాల, రాజ్యాతండా, బోటిమీదితండా, నర్సింహులగూడెం, కాస్యతండా, హేమ్లతండా గ్రామపంచాయతీలతోపాటు శివారుతండాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరించి ఓట్లు అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దశాబ్దాలపాటు తెలంగాణ ప్రాంతాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు చేసింది శూన్యమన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేవలం పదేళ్లలోనే సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, దేశానికే ఆదర్శంగా నిలిపారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రూ. 200 ఉన్న పింఛన్‌ను రూ.2వేలకు పెంచామని, పేదింటి ఆడబిడ్డల పెళ్లికి కల్యాణలక్ష్మి పథకం ద్వారా రూ.లక్షా116 ఇస్తూ అండగా నిలిచామన్నారు. రైతులకు 24 గంటల కరెంట్, రైతుబంధు, రైతు బీమా ఇలా ఎన్నో పథకాలను అమలు చేసి అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసింది కేసీఆర్ కాదా.. ప్రజలు ఆలోచించాలన్నారు. నాడు గిరిజన తండాల్లో అభివృద్ధి 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్నట్లుండె.. ఇప్పుడు గిరిజన తండాల ముంగిట్లోకి పాలన చేరిందని, గల్లీగల్లీకి సీసీ రోడ్లు, శ్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, భగీరథ నీళ్లతో కళకళలాడుతున్నాయన్నారు. ఒక్కసారి 'మీ గుండెమీద చెయ్యి వేసుకుని ఆలోచించండి.. మీ కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధి చేసిందెవ్వరో వారికే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. రైతులకు 3 గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ పార్టీని నమ్మితే మోసపోయి గోసపడుతామన్నారు. ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ కర్ణాటక రాష్ట్రంలో 5 గంటల కరెంట్ కూడా ఇవ్వలేకపోతున్నదన్నారు. పల్లెలో తట్టెడు మట్టిపోసి అభివృద్ధి చెయ్యని కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయ మాటలు నిమ్మితే భవిష్యత్‌లో అరిగోసపడుతామన్నారు. పదేండ్లలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశా.. ప్రతి ఇంటికీ సం క్షేమ ఫలాలు అందించా.. మళ్లీ పెద్దమనుషుతో ఆశీర్వదించండి.. మీ పెద్ద కొడుకుగా, మీ పాలేరుగా సేవ చేసి రుణం తీర్చుకుంటానని ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పరుపాటి వెంకట్‌రెడ్డి, వెన్నాకుల శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేశ్, సొసైటీ చైర్మన్ గుండా వెంకన్న, ఏఎంసీ వైస్ చైర్మన్ కే విజయ్‌యాదవ్, రైతుబంధు సమితి మం డల కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బత్తినిల అనిల్, బిక్కునాయక్, మండల మీడియా ఇంచార్జి ఎడ్ల మహేశ్, పల్లె రాము, ఆయా గ్రామాల సర్పంచ్‌లు శ్రీనివాస్, ఉప్పలయ్య, బుజ్జి, నాయకులు రాజేశ్, ప్రశాంత్, షరీఫ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కొమురవెల్లి ఆలయ మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్

## కొమ్మూరీ.. నీ చరిత్ర ప్రజలకు తెలుసు..

**ఓటమి భయంతో తప్పడు ప్రచారం, బీఆర్ఎస్‌కే గొల్లకుర్మల ఓట్లు**

**బీఆర్ఎస్ నాయకుడు, కొమురవెల్లి ఆలయ మాజీ చైర్మన్ సంపత్**

జనగామ, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ) : కోట్లు కుమ్మరించి జనగామ కాంగ్రెస్ టికెట్ తెచ్చుకొని జనాలకు డబ్బులు పంచి ఓట్లు కొందామనుకుంటున్న నీకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కొమురవెల్లి ఆలయ మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను ఎప్పుడో కురుమ సంఘం సమావేశంలో మాట్లాడిన వీడియోను కొమ్మూరి మార్ఫింగ్ చేసి సోషల్ మీడియా, ఫేస్‌బుక్‌లో తప్పుడు ప్రచారం చేస్తూ దిగజారుడు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఒంటిపై షర్టులు మార్చినంత ఈజీగా నాలుగు పార్టీలు మారిన నీకు ఉద్యమకాలం నుంచి గులాబీ జెండా పట్టుకున్న నాకు పొంతన..? పోలిక ఉందా? ప్రతాప్‌రెడ్డి అని ప్రశ్నించారు. ఒకే కండువా కప్పుకొని 45 ఏండ్ల సుదీర్ఘ రాజకీయం అనుభవం ఉన్న బీసీ నేత పొన్నాల లక్ష్మయ్యకు టికెట్ దక్కకుండా పీసీసీ చీఫ్ రేవంత్‌కు కోట్ల కొద్ది డబ్బు సంచులు ముట్టజెప్పి, బినామీలకు భూములు రిజిస్ట్రేషన్ చేసి టికెట్ తెచ్చుకొని అన్యాయం చేసిన కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరికి జనగామ నియోజకవర్గంలోని బీసీ బిడ్డలు ఓట్లు వేయరని స్పష్టం చేశారు. ఖబడ్దార్ కొమ్మూరి కురుమ నాయకుడైన నన్ను బద్నాం చేస్తున్న నీకు ఒక్క కురుమ వ్యక్తి కూడా ఓటు వేయరు, నీ ఓటమి ఖాయమని తేలడంతో తప్పుడు ప్రచారంతో దిగజారుడు రాజకీయం చేస్తున్నామని మండిపడ్డారు. ఇప్పటికైనా కుల సంఘాలపై తప్పుడు ప్రచారాన్ని మానుకొని కురుమలను క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. చేర్యాలలో ప్రజల భూములు లాక్కొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం తప్ప..గతంలో నువ్వు ప్రాతినిధ్యం వహించిన ప్రాంత ప్రజలకు ఏం చేశావో చెప్పాలని సవాల్ చేశారు. జనగామలో బీఆర్ఎస్ అభ్యర్థి, సీఎం కేసీఆర్ వెన్నంటి ఉండే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి పార్టీలకతీతంగా ప్రజల మద్దతు ఉందని, ఆయన గెలుపుతోనే జనగామ అభివృద్ధి సాధ్యమని నమ్ముతున్నారని స్పష్టం చేశారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ స్వరూప, నాయకులు జూకంటి శ్రీశైలం, ఆలేటి రాజు, మార్కెట్ డైరెక్టర్ సేవెల్లి మధు, మాజీ కౌన్సిలర్ కన్నారపు ఉపేందర్ పాల్గొన్నారు.